సాక్షి
కామారెడ్డి
గురువారం । 5 । సెప్టెంబర్ । 2024



అప్రమత్తంగా ఉండాలి

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులు, వైద్య సిబ్బందికి సూచించారు.

- 8లో ▸



షెల్టర్లు లేక..

సదాశివనగర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బస్ షెల్టర్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు.

- 9లో ▸

గరిష్టం/కనిష్టం
28.4 /22.6

వాతావరణం

చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం మేఘావృతమవుతుంది. జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి.

న్యూస్‌రీల్

వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలి

కామారెడ్డి అర్బన్: వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని విద్యుత్ శాఖ ఎస్ఈ ఎం రమేశ్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ స్తంభాల సపోర్టు వైర్లు, తడిచిన విద్యుత్ పరికరాలను తాకొద్దని, ఇనుప వైర్లపై బట్టలు ఆరేయొద్దని సూచించారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ బోర్ల వద్ద అతి జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్‌కు సంబంధించిన పనులను ఎలక్ట్రిషియన్‌లతో చేయించుకోవాలని పేర్కొన్నారు. లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇంజినీర్, సెక్షన్ ఆఫీసర్లను సంప్రదించి విద్యుత్ సేవలు పొందాలని, సేవలు అందనిపక్షంలో టోల్ ఫ్రీ నంబర్లు 1912 లేదా 18004250028కు ఫిర్యాదు చేయొచ్చని సూచించారు.

సబ్‌జైల్ సూపరింటెండెంట్‌గా సంజీవరెడ్డి



కామారెడ్డి క్రైం: కామారెడ్డి సబ్ జైల్ సూపరింటెండెంట్‌గా సంజీవరెడ్డి బదిలీపై వచ్చారు. బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇదివరకు సూపరింటెండెంట్‌గా పని చేసిన కిషన్ చంచల్‌గూడకు బదిలీపై వెళ్లారు.

సదరం తేదీల ఖరారు

కామారెడ్డి టౌన్: ఈ నెల 11, 25వ తేదీల్లో సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సురేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన దివ్యాంగులు నిర్ణీత తేదీల్లో జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే క్యాంపునకు హాజరు కావాలని సూచించారు. స్థానిక మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకుని రావాలని పేర్కొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



కామారెడ్డి రూరల్: 'మట్టి గణపతిని పూజిద్దాం – పర్యావరణాన్ని కాపాడుదాం' అనే నినాదంతో నేషనల్ గ్రీన్ కాప్స్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(దేవునిపల్లి)లో బుధవారం మట్టి గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణాజివాడి, లింగాపూర్, దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని మట్టి వినాయకులను తయారు చేశారు. నిర్వాహకులు విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి, నరాడి శ్రీనివాస్, మానస శ్రీహరి, జంగం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పోచారం ప్రాజెక్టు పరిశీలన



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పోచారం ప్రాజెక్టును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యంతోపాటు ప్రస్తుతం ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్‌ఫ్లో తదితర వివరాలను తెలుసుకున్నారు. ప్రాజెక్టు చరిత్ర, ఆయకట్టు వివరాలను ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్ వివరించారు. అడిషనల్ కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ప్రభాకరచారి, ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ స్వప్న తదితరులున్నారు.

ఆర్మూర్ ఎక్సైజ్ ఎస్సై సస్పెన్షన్

పెర్కిట్(ఆర్మూర్): నిర్మల్ జిల్లాలో బిట్ కాయిన్ కేసులో ఇటీవల అరెస్టయిన ఆర్మూర్ ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ సస్పెన్షన్‌కు గురయినట్లు ఆర్మూర్ సీఐ స్టీవెన్‌సన్ బుధవారం తెలిపారు. ఈ మేరకు వరంగల్ ఎక్సైజ్ శాఖ నోడల్ డిప్యూటీ కమిషనర్ అంజన్న ఉత్తర్వులు జారీ చేసినట్లు సీఐ వెల్లడించారు.

ఆదర్శ గురువులు

- పిల్లలను సర్కారు బడిలో చదివిస్తున్న టీచర్లు
- నేడు ఉపాధ్యాయ దినోత్సవం

సాక్షి ప్రతినిధి, కామారెడ్డి: సమాజంలో గురువు స్థానం గొప్పది. గతంలో ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేస్తే అక్కడే నివాసం ఏర్పాటు చేసుకునేవారు. పిల్లలను సైతం తాము పనిచేసే బడిలోనే చేర్పించేవారు. ఉపాధ్యాయులను ఆయా గ్రామస్తులు ఎంతో గౌరవించేవారు. ఇదంతా గతం. రవాణా సౌకర్యాలు పెరగడం, పట్టణీకరణ జరగడంతో టీచర్లంతా ఊళ్ల నుంచి పట్టణాలు, నగరాలకు చేరుకున్నారు. పట్టణాలనుంచే పనిచేసే బడికి రాకపోకలు సాగిస్తున్నారు. చాలామంది ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు బడికి పంపించడం లేదు. కానీ దీనికి కొందరు మినహాయింపుగా నిలుస్తున్నారు. తాము పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తాము పనిచేసే చోట లేదంటే అందుబాటులో ఉన్న సర్కారు బడిలో చేర్పిస్తున్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదర్శ ఉపాధ్యాయులపై 'సాక్షి' కథనం..



కూతురుతో కలిసి పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయుడు అంకం శ్రీహరి

తన వెంటే బడికి..

మాచారెడ్డి మండలం లచ్చాపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అంకం శ్రీహరి సొంతూరు పాల్వంచ మండలం ఫరీదుపేట. ఆయనకు ఇద్దరు కూతుళ్లు. ఓనమాలు దిద్దే వయసు నుంచి ఇద్దరినీ తన వెంటే పాఠశాలకు తీసుకువెళ్లేవారు. పెద్ద కూతురు ఐదో తరగతి పూర్తి చేయడంతో ఆరోతరగతిలో సొంతూరులో చేర్పించారు. చిన్న కూతురు ప్రస్తుతం మూడో తరగతి చదువుతోంది. ఆమెను రోజూ తన వెంటే స్కూల్‌కు తీసుకువెళ్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని అర్హతలున్న టీచర్లుంటారని, పిల్లలకు ఆటపాటలతో కూడిన గుణాత్మక విద్య అందుతుందని ఆయన పేర్కొంటున్నారు.

ఒత్తిడి లేని చదువుకోసం..



కామారెడ్డి మండలం గూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బి.శ్రీకాంత్ దోమకొండలో నివాసం ఉంటున్నారు. మొన్నటి వరకు సంగమేశ్వర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేశారు. ఆయన తన పిల్లలు సాత్విక్, సమన్వితలను తాను పనిచేసిన సంగమేశ్వర్ ప్రాథమిక పాఠశాలలోనే చదివించారు. తాను బదిలీ అయి వేరే పాఠశాలకు వెళ్లినా పిల్లలను మాత్రం సంగమేశ్వర్‌లోనే చదివిస్తున్నారు. రోజూ ఉదయం పిల్లలను బడిలో దింపి తన పాఠశాలకు వెళ్తానని, సాయంత్రం తోటి ఉపాధ్యాయులు ఇంటి వద్ద దింపేస్తారని శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఒత్తిడి లేని చదువు దొరుకుతుందన్నారు. అందుకే సర్కారు బడిలో తన పిల్లలిద్దరిని చదివిస్తున్నానని పేర్కొన్నారు.

సర్కారు బడిలోనే..



కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్‌గా పనిచేస్తున్న డి.లక్ష్మణ్.. మొన్నటి వరకు లింగాయపల్లిలో పనిచేశారు. ఆయన తన కుమారుడు సిద్ధాంత్‌ను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నారు. ప్రస్తుతం ఆరో తరగతి చదువుతున్నాడని, రోజూ తనతోపాటే స్కూల్‌కు వస్తాడని లక్ష్మణ్ తెలిపారు. పదో తరగతి వరకు ఇక్కడే చదువుతాడన్నారు. చదువులో టాపర్ అని పేర్కొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లలో చక్కని బోధన



పిట్లం మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు బన్సీలాల్ తన కుమారుడు రేవంత్‌ను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిస్తున్నారు. ప్రస్తుతం రేవంత్ ఏడో తరగతి చదువుతున్నాడని బన్సీలాల్ తెలిపారు. ఓనమాలు దిద్దినప్పటినుంచి సర్కారు బడిలోనే చదువుతున్నాడన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే మంచి బోధన ఉంటుందని, అందుకే తన కుమారుడిని సర్కారు బడికి పంపిస్తున్నానని పేర్కొన్నారు.

చదువంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే...



పిట్లం మండలం చిల్లర్గి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మెగావత్ కేసియాకు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు. అందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారు. పెద్ద కూతురు బీఈడీ, రెండో కూతురు డిగ్రీ చదువుతున్నారని కేసియా తెలిపారు. మూడో కూతురు పిట్లం జెడ్పీ పాఠశాలలో పదో తరగతి, కుమారుడు జవహర్ నవోదయలో చదువుతున్నాడని పేర్కొన్నారు. మంచి విద్య కోసం తన పిల్లలందరినీ ప్రభుత్వ విద్యాసంస్థలలోనే చదివిస్తున్నానని తెలిపారు.

లెక్కలంటే భయం పోగొడుతూ..

- సులభ పద్ధతుల్లో గణితాన్ని బోధిస్తున్న రామకృష్ణ
- రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక

సాక్షి ప్రతినిధి, కామారెడ్డి: లెక్కలంటే భయాన్ని పోగొడుతూ విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందింపజేస్తున్న కామారెడ్డి జిల్లా చిన్నమల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాల మ్యాథ్స్ టీచర్ రామకృష్ణ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. 1998లో స్కూల్ అసిస్టెంట్‌గా చేరారు. ఆయన విద్యార్థులకు గణితంపై అభిరుచి పెంచేందుకు ప్రాచీన వేదగణితం, అబాకస్ వంటి పద్ధతులను ఉపయోగిస్తున్నారు. అంక గణితం, రీజనింగ్ వంటివి జోడించి పాఠాలు బోధిస్తుండడంతో విద్యార్థులు లెక్కలను సులువుగా అర్థం చేసుకోగలుగుతున్నారు. లెక్కలంటే భయపడేవారంతా ఆయన బోధించే పద్ధతులతో మ్యాథ్స్ మేడ్ ఈజీ అనేలా తయారవుతారని తోటి ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

వరించిన అవార్డులెన్నో..

విద్య, వైజ్ఞానిక ప్రదర్శనల్లో ఉత్తమ ప్రదర్శనలతో జిల్లా స్థాయి అవార్డు గెలుచుకున్నారు. మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ ఇండియా వారు నిర్వహించిన జాతీయ నూతన విద్యావిధానం–2020 సదస్సులో ఉత్తమ గణిత సేవా పురస్కారం పొందారు. 2022 లో నిర్మల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక, పర్యావరణ పరిరక్షణ ప్రదర్శనలో పాల్గొని రాష్ట్రస్థాయి పురస్కారం అందుకున్నారు. 2023లో కేరళలో జరిగిన సౌత్ ఇండియా సైన్స్ ఫేర్‌లో గణిత ఉపాధ్యాయ ప్రాజెక్టులో ఉత్తమ ప్రదర్శన అవార్డు పొందారు. ఇటీవల గుజరాత్‌లోని గాంధీనగర్ ఐఐటీలో జరిగిన జాతీయ స్థాయి క్రియేటివ్ లర్నింగ్ గణిత్ వర్క్‌షాప్‌లో మాస్టర్ ట్రైనర్‌గా వ్యవహరించారు. ఈ ఏడాది జనవరిలో ఫరీదాబాద్‌లో నిర్వహించిన 33 దేశాల విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, ఇస్రో బృందం పాల్గొన్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో ఆయన పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ టీచర్, గ్లోబల్ మ్యాథమెటిక్స్ టీచర్‌గా సర్టిఫికెట్లు అందుకున్నారు. అవార్డు లభించినందుకు సంతోషంగా ఉందన్న ఆయన.. మరింత పట్టుదలతో పనిచేసి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతానని 'సాక్షి'తో పేర్కొన్నారు.



విద్యార్థులకు గణిత ప్రయోగాన్ని వివరిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు వి.రామకృష్ణ

'ఇన్‌స్పైర్' చేస్తున్న స్వర్ణలత

- ప్రయోగాల్లో రాణిస్తున్న విద్యార్థులు
- రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక

సాక్షి ప్రతినిధి, కామారెడ్డి: సైన్స్ ప్రయోగాలతో విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందింపజేస్తున్న కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ టీచర్ తాటికొండ స్వర్ణలత రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఆమె 2002 జనవరిలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. ఎనిమిదేళ్లు సింగరాయపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేశారు. 2010 లో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది పాల్వంచ మండలం ఇసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరారు. 2023 వరకు అంటే 13 ఏళ్ల పాటు అదే పాఠశాలలో కొనసాగారు. లాంగ్ స్టాండింగ్ కావడంతో గతేడాది బదిలీపై పాల్వంచ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చారు. ఇక్కడి విద్యార్థులకు కూడా ఫిజికల్ సైన్స్, ప్రయోగాలపై అవగాహన పెంపొందింపజేయడంలో సక్సెస్ అయ్యారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు డిజిటల్ పాఠాలు చెప్పడమే కాదు.. యూట్యూబ్ ద్వారా అనేక పాఠ్యాంశాలను బోధిస్తూ ప్రయోగాల్లో రాణించేలా చేస్తున్నారు.



పాఠం బోధిస్తున్న ఉపాధ్యాయురాలు స్వర్ణలత

వరించిన అవార్డులు..

స్వర్ణలత మూడుసార్లు రాష్ట్ర స్థాయి సైన్స్ కాంగ్రెస్ అవార్డు గెలుచుకున్నారు. ఇన్‌స్పైర్‌లో రెండుసార్లు, సైన్స్ డ్రామాలో రెండుసార్లు స్టేట్ లెవల్ అవార్డులు పొందారు. ఫ్యూచర్ ఇన్నోవేటర్స్‌లో ప్రదర్శించిన డిష్ వాషర్‌కు ప్రథమ బహుమతి లభించింది. ఆమె ప్రోత్సాహంతో పదో తరగతి విద్యార్థి అభిలాష్ 21 సెకన్లలో 118 మూలకాల పేర్లు చదివి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోట సంపాదించారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైనందుకు సంతోషంగా ఉందని స్వర్ణలత పేర్కొన్నారు. మరింత ఉత్సాహంతో విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కష్టపడతానన్నారు.


నిండుకుండలా నిజాంసాగర్

- నాలుగు రోజుల్లోనే నిండిన ప్రాజెక్టు
- ఒక గేటు ద్వారా నీటి విడుదల
- రెండు పంటలకు ఢోకా లేనట్టే..

సాక్షి ప్రతినిధి, కామారెడ్డి: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరప్రదాయినిగా పేరున్న నిజాంసాగర్ ప్రాజెక్టు నాలుగు రోజుల్లో నిండుకుండలా మారింది. నిజాంసాగర్ ప్రాజెక్టులో వర్షాకాలం ప్రారంభంలో మూడు టీఎంసీల నీరు మాత్రమే ఉంది. అడపాదడపా కురిసిన వర్షాలతో నాలుగు రోజుల క్రితం వరకు 1.9 టీఎంసీల నీరు వచ్చి చేరింది. ఉన్న కాస్త నీటిలోంచే ఖరీఫ్ పంటల సాగు కోసం విడుదల చేశారు. సరైన వర్షాలు లేకపోవడంతో పంటలు ఎలా గట్టెక్కుతాయోనని ఆందోళన చెందుతున్న అన్నదాతలకు తుపాన్ ఊరటనిచ్చింది. నాలుగు రోజులనుంచి కురుస్తున్న వర్షాలతో నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువనుంచి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో నాలుగు రోజుల్లోనే ప్రాజెక్టు నిండుకుండలా మారింది.

1.25 లక్షల ఎకరాలకు సాగునీరు..

నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలలోని 1.25 లక్షల ఎకరాలకు సాగునీరందనుంది. ప్రాజెక్టు నిండుకుండలా మారడంతో ప్రస్తుత వానాకాలం సీజన్‌తో పాటు వచ్చే యాసంగి సీజన్‌కు ఢోకా ఉండదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం సీజన్‌లో భారీ వర్షాలు లేక ఆయకట్టు రైతాంగం ఆందోళన చెందింది. దాదాపు మూడు నెలల కాలం పోయిందని, వానాకాలంలో సాగు చేసిన వరి పంట చేతికి ఎలా అందుతుందోనని ఆందోళనకు గురయ్యారు. సెప్టెంబర్‌లో వచ్చే తుపానులైనా ఆదుకుంటాయన్న ఆశతో ఉన్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు వారి ఆశలను సజీవంగా ఉంచాయి. సింగూరు నిండి, నీటిని విడుదల చేస్తే మంజీర నది ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టులోకి నీరు వస్తుంది. అయితే ఎగువ ప్రాంతాల్లో వర్షాలు లేకపోవడంతో సింగూరు నిండలేదు. కానీ పోచారం ప్రాజెక్టు నిండి పొంగి పొర్లడం, మెదక్ జిల్లాలో హల్దీవాగు నుంచి వరద రావడం అలాగే ఘణపురం ఆనకట్ట నుంచి కూడా వరద రావడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు నాలుగు రోజుల్లో నిండింది. ప్రాజెక్టు నిండడంతో రెండు పంటలకు పూర్తి స్థాయిలో నీరు అందుతుందని నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాస్ 'సాక్షి'తో పేర్కొన్నారు.



ప్రాజెక్టు వరద గేటు ద్వారా విడుదలవుతున్న నీరు

29,700 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నిజాంసాగర్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి బుధవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో 29,700 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1,405 అడుగులు(17.802 టీఎంసీలు) కాగా.. ప్రస్తుతం 1,403.82 అడుగుల(16.109 టీఎంసీలు) నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో కొనసాగుతుండడంతో ప్రాజెక్టు ఆరో వరద గేటు ఎత్తి 2 వేల క్యూసెక్కుల నీటిని మంజీర నదిలోకి విడుదల చేస్తున్నారు.

ప్రాజెక్టులో నీటి నిల్వ వివరాలు..

తేది	నీటిమట్టం(అడుగులు)	నీటినిల్వ(టీఎంసీలు)
1	1,391.70	4.825
2	1,395.20	6.987
3	1,400.22	13.513
4	1,403.45	16.109

రైతు పక్షపాతి రేవంత్‌రెడ్డి

- సీఎం కృషితో వానాకాలం పంటలకు నీరందించాం
- నిజాంసాగర్ నీటి విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే పోచారం

నిజాంసాగర్(జుక్కల్): రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, ఆయన రైతు పక్షపాతి అని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సీఎం కృషితోనే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిజాంసాగర్ ప్రాజెక్టు కింద వానాకాలం పంటల సాగుకు నీరందించామన్నారు. బుధవారం సాయంత్రం నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేటు ద్వారా మంజీరాలోకి నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజు, సీఈ శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్యే గంగమ్మ తల్లికి పూజలు చేశారు. గుల్‌దస్తా వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ చొరవతో జూన్ నెలలో నిజాంసాగర్ ప్రధాన కాలువకు నీటిని విడుదల చేసి 1.30 లక్షల ఎకరాలకు సాగునీరందించామన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు నిండుకుండలా మారిందని.. యాసంగి పంటలతోపాటు వచ్చే వానాకాలం పంటల సాగుకు ఢోకాలేదన్నారు. దేశంలోనే మొట్టమొదటి భారీ నీటిపారుదల ప్రాజెక్టుగా నిజాంసాగర్ ప్రాజెక్టుకు చరిత్ర ఉందని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు జయప్రదీప్, రవీందర్‌రెడ్డి, నాగభూషణంగౌడ్, కాలిక్, ప్రజా పండరి, ఎస్ఈ వాసంతి, ఈఈ సోలోమాన్ తదితరులు పాల్గొన్నారు.



గంగమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పోచారం

విష జ్వరాలతో ఆవులు మృతి

- మేతకు వెళ్లి అడవిలో చనిపోయిన వైనం
- 8 కళేబరాలు లభ్యం.. ఆచూకీ లేకుండాపోయిన మరో 6 ఆవులు

బాన్సువాడ రూరల్: విష జ్వరాలు మనుషులతోపాటు మూగజీవాల ప్రాణాలను తీస్తున్నాయి. అడవిలో మేతకు వెళ్లిన 8 ఆవులు విషజ్వరం బారిన పడి మృత్యువాత పడిన ఘటన బాన్సువాడ మండలం సోమ్లానాయక్ తండాలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జైరామ్ నాయక్‌కు చెందిన 14 ఆవులు జబ్బు పడ్డాయి. మంగళవారం మేతకు వెళ్లిన ఆవులు తిరిగి ఇంటికి రాలేదు. బుధవారం అటవీప్రాంతంలో వెతుకగా 8 కళేబరాలు లభ్యమయ్యాయి. మరో 6 ఆవుల ఆచూకీ లభించలేదు. ఆవుల యజమాని జైరామ్‌నాయక్ పశువైద్యాధికారి జైపాల్‌సింగ్‌కు సమాచారం అందించగా ఆయన రెవెన్యూ, పంచాయతీ సిబ్బందితో కలిసి అటవీప్రాంతానికి వెళ్లారు. విషజ్వరం బారిన పడి ఆవులు మృతి చెందాయని, మృతి చెందిన వాటి విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని తెలిపారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు జైరామ్ కోరాడు.



ఆవు కళేబరం

క్లుప్తంగా

14వ వార్డులో అధికారుల పర్యటన



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని 14వ వార్డు కాలనీ నగర్‌లో బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కాలనీలోని ఇబ్బందులను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ, కమిషనర్ సుజాతలు ఆయనకు వివరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీ కూలిపోవడంతో కాలనీవాసుల ఇంట్లో భారీగా వరద నీరు చేరిందని పేర్కొనగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా లింగం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని భూంపల్లి ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న చింతల లింగం అనే హిందీ ఉపాధ్యాయుడు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లాస్థాయిలో అవార్డు అందుకోనున్నారు.

ఖాళీ బిందెలతో మహిళల నిరసన



పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలోని బుడగ జంగం కాలనీ మహిళలు బుధవారం మంచి నీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డుపై వచ్చి నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం పది రోజుల నుండి తమ కాలనీలో నీరు రావడంలేదని దీంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. నీటి సమస్య గురించి సంబంధిత జీపీ అధికారులకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశం
- బాన్సువాడ పట్టణంలో పర్యటన
- మాతాశిశు ఆస్పత్రి సందర్శన.. అధికారులతో రివ్యూ



బాన్సువాడలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

బాన్సువాడ : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులకు, వైద్య సిబ్బందికి సూచించారు. పట్టణంలో బుధవారం ఆయన పర్యటించారు. మాతాశిశు ఆస్పత్రిని సందర్శించడంతోపాటు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్, మండల స్థాయి అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు.

రోడ్లు, వంతెనలను పరిశీలించాలి

వరద కారణంగా దెబ్బతిన్న వంతెనలు, కాజ్ వేలు, లో లెవల్ వంతెనలు, రహదారులను పరిశీలించి నివేదిక అందజేయాలని ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మున్సిపల్ ఇంజినీర్లను కలెక్టర్ రివ్యూ మీటింగ్‌లో ఆదేశించారు. దోమలు బెడద పెరిగి మలేరియా, డెంగీ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, పారిశుద్ధ్య పనులు చేపట్టి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని, ఫాగింగ్ చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. వంగిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లను సరి చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు తక్షణ వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు, చెరువులు, కుంటలను పరిశీలించి అవసరమైన మరమ్మతు పనులు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ల వివరాలను అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

మాతాశిశు ఆస్పత్రి సందర్శన

పట్టణంలోని మాతాశిశు ఆస్పత్రిని కలెక్టర్ సంగ్వాన్ సందర్శించారు. వార్డులను, అవుట్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించిన అనంతరం రోగులతో మాట్లాడారు. జ్వరంతో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చే వారికి ర్యాపిడ్ టెస్ట్, అవసరమైతే ఎలీసా టెస్ట్ చేయాలని ఒక వేళ డెంగీ నిర్ధారణ అయితే అవసరమైన చికిత్స అందించాలని సిబ్బందికి సూచించారు. భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఎంఎల్ఎస్ పాయింట్‌ను సందర్శించి పీడీఎస్ బియ్యం స్టాక్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అక్కడి నుంచి కల్కి చెరువును సందర్శించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న వాకింగ్ ట్రాక్‌ను సరి చేయాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు. చెరువు కట్ట సందర్శకులకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్‌ను సందర్శించిన కలెక్టర్.. పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఇన్‌చార్జి కమిషనర్ శ్రీహరి, రాజు ఉన్నారు.

ఉన్నత స్థాయికి ఎదిగేలా బోధన..

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు బోధించాలని కలెక్టర్ సంగ్వాన్ సూచించారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, ఎస్సీ బాలికల ఉర్దూ పాఠశాలలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుధాకర్‌గౌడ్



డాక్టర్ సుధాకర్ గౌడ్

భిక్కనూరు: తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్, జియో ఇన్ఫర్మేటిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసింది. ఆర్మూర్ నియోజకవర్గంలోని మునిపల్లిలో జన్మించిన సుధాకర్‌గౌడ్ ఉపాధ్యాయ వృత్తిలో అంచెలంచెలుగా ఎదిగారు. నిజామాబాద్‌లో పాఠశాల, ఇంటర్ విద్యను అభ్యసించి నిజాం కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంఎస్సీ పూర్తిచేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 2009లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికయ్యారు. అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తూనే సౌత్‌క్యాంపస్ ప్రిన్సిపాల్‌గా పరిపాలన బాధ్యతలు చూస్తున్నారు.

విద్యారంగంలో ఇంటర్మీడియెట్ తెలుగు అకాడమీ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పుస్తక రచయితగా ఉన్నారు. సుధాకర్‌గౌడ్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం హర్షణీయమని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరి అన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

తెగుళ్లతో దెబ్బతిన్న పత్తి



మల్యాపూర్ శివారులో దెబ్బతిన్న పంట

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పంట పూర్తి దెబ్బతినడంతో మండల రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ఐదారు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండలంలోని కాటేపల్లి,మల్యాపూర్ పెద్దకొడప్‌గల్, బేగంపూర్ శివార్లలో పత్తిపంట వేర్లలో నీళ్లు చేరి పత్తి పూర్తిగా ఎండిపోతుంది. తెగుళ్ల పరిష్కారం తెలియక నష్టపోతున్న రైతులకు వ్యవసాయ అధికారులు ఎలాంటి పరిష్కార మార్గాలు చూపడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పత్తి పంట 4,138 ఎకరాలు, సోయాబీన్ 3,211 ఎకరాలు, మొక్కజొన్న 2,958 ఎకరాలు, ఇతర పంటలతో కలిపి మొత్తం 16,700 ఎకరాల్లో పంటలను అన్నదాతలు సాగుచేశారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు స్పందించి పత్తి పంటలను పరిశీలించి తెగుళ్లకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని మర్కల్ స్టేజ్ వద్ద మహిళ డిగ్రీ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కోటారాణి తెలిపారు. 2024–2025గాను సెప్టెంబర్ 5, 6వ తేదీలలో డిగ్రీ ఫస్టియర్‌లో చేరడానికి స్పాట్ అడ్మిషన్లు స్వీకరిస్తున్నామన్నారు. బీఎస్సీ, బీకాం, బీఏలకు సంబంధించిన వివిధ గ్రూపుల్లో చేరేందుకు వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఇంటర్ కళాశాలలో సీట్లకు దరఖాస్తులు..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో బైపీసీ, ఎంపీసీ కోర్సులలో సీట్లు ఖాళీలు ఉన్నాయని ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శిరీష తెలిపారు. ఈనెల 5, 6వ తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు ఉంటాయన్నారు. అర్హత గల విద్యార్థులు వారి ధృవీకరణ పత్రాలతో వచ్చినట్లయితే అడ్మిషన్లు పొందవచ్చన్నారు.

ఎస్సైకి సన్మానం

భిక్కనూరు : ఇటీవల కురిసిన వర్షాలకు రామేశ్వర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించి వారికి సేవలు అందించిన భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌ను న్యాయవాది భిక్కనూరు రాజాబాబుగౌడ్ ఆధ్వర్యంలో యువజన సంఘాల ప్రతినిధులు బుధవారం సన్మానించారు. ఆగాని వర్షాల వల్ల ఇబ్బందులు పడ్డ ప్రజలకు సేవలు అందించిన తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్‌కిరణ్ రెడ్డిని శాలువాలతో పూలమాలలతో సత్కరించారు. యువజన సంఘాల ప్రతినిధులు రాకేష్, తిర్మల్, లక్ష్మణ్, నవీన్ తదితరులున్నారు.

తడిసిన బడిలో చదివేదెలా..?

- తరగతి గదుల్లోకి చేరిన వర్షంనీరు
- పాఠశాల నిర్వహణకు తప్పని తిప్పలు



పాఠశాలలోని ఒకే గదిలో ఐదు తరగతుల విద్యార్థులకు పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయుడు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మూడురోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో నాగిరెడ్డిపేట మండలంలోని ఎర్రకుంటతండాలోని ప్రాథమిక పాఠశాల పూర్తిగా తడిసి ముద్దయింది. మూడురోజుల సెలవు తర్వాత బుధవారం ఉపాధ్యాయులు పాఠశాలను తెరిచారు. కాగా వర్షానికి పైకప్పు నుంచి వర్షపునీరు ఊరుస్తూ పాఠశాలలోని రెండుగదుల తోపాటు రెండు వరండాలు పూర్తిగా తడిసిపోయాయి. దీంతో విద్యార్థులను కూర్చోబెట్టడానికి ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు. ఒకే గదిలో మూలకు ఐదు తరగతులకు చెందిన విద్యార్థులను కూర్చోబెట్టి హెచ్‌ఎం మనోజ్‌తోపాటు మరో ఉపాధ్యాయుడు కిషన్ తరగతులను కొనసాగించారు. కాగా ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద ఈ పాఠశాల మరమ్మతులకు రూ. 2.20 లక్షల నిధులు మంజూరయ్యాయి. వీటితో పాఠశాలలో ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్, తాగునీటి వసతి పనులను చేపట్టారు. కాగా శిథిలావస్థకు చేరిన పాఠశాలకు పైకప్పునకు మరమ్మతులు చేపట్టేందుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు పంపలేదు. దీంతో పైకప్పు మరమ్మతులకు నిధులు మంజూరు కాలేదు. పాఠశాల పైకప్పునకు మరమ్మతులు చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.

ఆఖరి మజిలీకి అవస్థలెన్నో!

- శ్మశాన వాటికకు దారి కరువు
- పొలాల మధ్య నుంచి అంతిమ యాత్ర



నీళ్లలో నుంచి మృతదేహాన్ని తీసుకెళ్తున్న బంధువులు

నాగిరెడ్డిపేట: ఆత్మకూర్ గ్రామంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించేందుకు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. శ్మశాన వాటికకు దారి లేకపోవడంతో పొలాల మధ్యనుంచే వెళ్లాల్సి వస్తోంది. గ్రామశివారులో వైకుంఠధామం నిర్మించారు. అయితే స్థలం తక్కువగా ఉండడంతో దీని దహన సంస్కారాలకు మాత్రమే వినియోగిస్తున్నారు. మృతదేహాలను ఖననం చేసే సంప్రదాయం ఉన్నవారు గ్రామశివారులో ఉన్న బొందలగడ్డ(శ్మశానవాటిక)కు మృతదేహాలను తీసుకువెళ్తున్నారు. అయితే బొందలగడ్డకు వెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో పంటపొలాల మధ్య నుంచి వెళ్లాల్సి వస్తోంది.బుధవారం గ్రామానికి చెందిన మంగలి అంజమ్మ అనే మహిళ మరణించింది. ఆమె మృతదేహాన్ని బొందలగడ్డకు తీసుకువెళ్లడానికి కుటుంబ సభ్యులు,బంధువులు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు కురియడంతో మోకాలి లోతు నీళ్లున్నా ఆ నీళ్లలోంచే మృతదేహాన్ని తీసుకువెళ్లారు. అధికారులు స్పందించి మృతదేహాలను ఖననం చేసేందుకు స్థలాన్ని కేటాయించాలని గ్రామస్తులుకోరుతున్నారు.

సంక్షిప్తం

మధ్యాహ్న భోజన ఏజెన్సీ మార్పు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని గోపాల్‌పేట మోడల్‌స్కూల్‌లో బుధవారం మధ్యాహ్న భోజన ఏజెన్సీని మార్చాలని నిర్ణయించినట్లు స్థానిక ఎంపీవో ఏ వెంకటేశం తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే ఏజెన్సీ నిర్వాహకురాలు మహ్మదిబేగంను తొలగించాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో బుధవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండలేదు. తాను వెళ్లిపోతున్నట్లు నిర్వాహకురాలు పేర్కొనగా మోడల్ స్కూల్‌లో వంట చేయించి విద్యార్థులకు వడ్డించారు. అలాగే ఏజెన్సీని మార్చుతున్నట్లు ఎంఈవో ప్రకటించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయసంఘాల నాయకులు వాసుదేవరావు తదితరులున్నారు.

అనారోగ్యంతో బ్రాహ్మణపూర్ సొసైటీ చైర్మన్ మృతి



బాన్సువాడ : బీర్కూర్ మండలం బ్రాహ్మణపూర్ సహకార సంఘ చైర్మన్ రామకృష్ణాగౌడ్(55) అనారోగ్యంతో మృతి చెందారు. బ్రాహ్మణపూర్ గ్రామానికి చెందిన రామకృష్ణాగౌడ్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో హైదరాబాద్‌లో చికిత్స పొందిన ఆయన మంగళవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి బ్రాహ్మణపూర్‌కు వచ్చి రామకృష్ణాగౌడ్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

వైద్యుడు, ల్యాబ్ టెక్నీషియన్‌పై చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి టౌన్:జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ వైద్యుడు, ల్యాబ్ టెక్నీషియన్‌పై డబ్బు కోసం వైద్యం అందిస్తున్న వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని ... ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ... మాజీ జెడ్పీటీసీ ... ఎంపీపీ ... ఫిర్యాదు చేశారు. 29న తిర్మన్‌పల్లికి చెందిన ఆరేళ్ల చిన్నారి డెంగీ లక్షణాలు ఉన్నట్లు రిపోర్టు ఇచ్చి, రోజుకు రూ. 30 వేలు కట్టాలని చెప్పిన వైద్యుడు, ఎటువంటి ఆధారాలు లేకుండా ... వైద్యం అందించారని ఆరోపించారు.

సెలూన్ ఓపెనింగ్

దోమకొండ : 'పెండింగ్' ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, ఆదేశించాలని గురువారం ... కుటుంబ సభ్యుల సమావేశం ... మండల కన్వీనర్ రాకేష్ అన్నారు. బుధవారం మాట్లాడారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా కనీసం విద్యారంగంపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం విద్యార్థులను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

కౌమార దశలో మార్పులపై అవగాహన

దోమకొండ: బాలలు, బాలికలకు కౌమార దశలో వచ్చే మార్పులపై బుధవారం ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. దోమకొండ మండల కేంద్రంతో పాటు, అంబారిపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కిషోర బాలికలకు దీనిని నిర్వహించారు. ఉమెన్స్ ఆర్గనైజేషన్ మానిటరింగ్ కోఆర్డినేటర్ రమేష్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

కామారెడ్డి టౌన్ : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో భారీ ఆస్తినష్టం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ఈ భారీ వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం



కామారెడ్డి టౌన్ : కామారెడ్డి చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కేవీఎస్ గార్డెన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రతీ మూడేళ్లకు ఒకసారి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి కంచర్ల లింగం ఎన్నిక అయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సుకుమార్‌గౌడ్, కోశాధికారిగా నర్సింలు, కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడిగా కాంతెట్టి, ఆడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శిగా శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సంతోష్‌కుమార్, అదనపు కోశాధికారిగా అరుణ్‌కుమార్, పీఆర్‌వోగా రాజేందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిన విద్యుత్ ఉద్యోగులు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : 'చలో విద్యుత్ సౌధ' పేరుతో బుధవారం హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నాకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యుత్ ఉద్యోగులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల డిమాండ్లతో కూడిన ఫ్లెక్సీ పట్టుకొని మండలకేంద్రంలో ర్యాలీ చేపట్టారు. ట్రాన్స్‌కో ఏఈ మనోహర్, సబ్ ఇంజినీర్ చంద్రకాంత్, సీనియర్ అసిస్టెంట్ వెంకట్రాములు, లైన్‌ఇన్‌స్పెక్టర్ సురేందర్ తదితరులున్నారు.

కూలిన రైతు వేదిక పీవోపీ



రాజంపేట: మండల కేంద్రంలోని రైతు వేదికలోని అధికారుల ఉండే గదిలో పీవోపీ కింద పడిపోయింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూలి నట్లు వ్యవసాయాధికారులు బుధవారం తెలిపారు. ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రధాన సమావేశ గదిలో సైతం పెచ్చులూడిపోయి ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

దోమకొండ : మహిళలు ఆర్థికంగా ఎదగాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా వారు రుణాలు బలోపేతం కావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి డీఆర్‌డీవో మురళీకృష్ణ అన్నారు. మండలంలోని ముత్యంపేటలో బుధవారం ఆర్థిక భారాన్ని ఏర్పాటు చేసిన మహిళా శక్తి శ్రీ రాజరాజేశ్వరి మిల్క్ పార్లర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డీపీఎం పకీర్, బ్యాంకు మేనేజర్, రాజు, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, సీసీలు, గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కూలిన ఇళ్ల పరిశీలన



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని పలు గ్రామాల్లో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి పలు ఇళ్లు కూలిపోయాయి. దీంతో తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో నరేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ నల్లమడుగు, లింగంపేట తదితర గ్రామాల్లో కూలిన ఇళ్లు పరిశీలించారు. బాధితుల వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ మాట్లాడారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు అధికారులతో కలిసి కూలిన ఇళ్లు పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఇళ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, ప్రహ్లాద్‌గౌడ్, నగేష్, మహేష్‌గౌడ్, రవి, సంగయ్య, కిరణ్, ఖయ్యూం, తదితరులు ఉన్నారు.



క్రైం కార్నర్

వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మృతి

బైక్‌పై నుంచి పడి యువకుడు..



ప్రవీణ్ మృతదేహం

పిట్లం: మండల శివారులోని జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పి కింద పడిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందినట్లు ఎస్సై రాజు బుధవారం తెలిపారు. పిట్లంకు చెందిన ప్రవీణ్(18) తన మిత్రుడు కృష్ణతో కలిసి బైక్‌పై వేరే గ్రామానికి జాతీయ రహదారి గుండా వెళ్తుండగా అదుపు తప్పి కిందపడ్డారు. ఈ ఘటనలో ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందగా కృష్ణకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. స్థానికులు చికిత్స నిమిత్తం క్షతగాత్రుడిని పిట్లం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

చేపలు పట్టేందుకు వెళ్లి ఒకరు..



సైదాబోయి(ఫైల్)

బాన్సువాడ: బీర్కూర్ గ్రామానికి చెందిన సైదాబోయి(35) అనే వ్యక్తి చేపలు పట్టేందుకు వెళ్లి మృతి చెందినట్లు ఎస్సై నర్సింలు తెలిపారు. సైదాబోయి ఈ నెల 1న పీర్ల వాగులో చేపలు పట్టేందుకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబీకులు పలు చోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. బుధవారం మధ్యాహ్నం పీర్ల వాగులో మృతదేహం ఉందన్న సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహం సైదాబోయిగా గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మద్యం మత్తులో మరొకరు..

ఖలీల్‌వాడి: మద్యం మత్తులో ఓ వ్యక్తి కిందపడి మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న ఎంకెజార్ వైన్స్ పర్మిట్‌లో చోటు చేసుకుంది. ఎస్సై మహేష్ బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. మాణిక్‌బండార్‌కు చెందిన జంగం ప్రభాకర్(39) నగరంలోని ఎంకెజార్ వైన్స్ పర్మిట్ రూంలో మంగళవారం రాత్రి మద్యం సేవిస్తున్నాడు. ఈ క్రమంలో మద్యం మత్తులో కిందపడటంతో గాయాలై మృతి చెందాడు. మృతుడి భార్య జంగం సురేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ..

మోపాల్: కడుపునొప్పి భరించలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ బుధవారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన తలారి ప్రవీణ్(31) ప్రైవేట్ జాబ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలుపడంతో వారు వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య స్వప్నత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుఎస్సై పేర్కొన్నారు.

వైన్ షాపులో చోరీ

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లో ఉన్న తుల్జా భవాని వైన్ షాప్‌లో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. బుధవారం ఉదయం వైన్ షాప్ తీసేందుకు వచ్చిన యజమానికి షటర్ తీసి ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. రూ. రెండు వేలు విలువ చేసే మద్యంతో పాటు కౌంటర్‌లో ఉన్న రూ. 14 వేల నగదును దుండగులు చోరీ చేశారని నిర్వాహకుడు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాగా చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

మంగళ్‌పాడ్ జెడ్పీహెచ్ఎస్‌లో కంప్యూటర్..

బోధన్: ఎడపల్లి మండలంలోని మంగళ్‌పాడ్ జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల గదిలోని కంప్యూటర్‌ను దొంగిలించారని ఉపాధ్యాయులు బుధవారం తెలిపారు. కంప్యూటర్ విలువ రూ .60 వేల వరకు ఉంటుందన్నారు. గతేడాది పాఠశాలలోని రూ.20 వేల విలువ చేసే స్పోర్ట్స్ కిట్స్ దొంగతనం జరిగిందని పేర్కొన్నారు. చోరీ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ఏర్గట్లలో చైన్‌స్నాచింగ్

మోర్తాడ్: ఏర్గట్ల మండల కేంద్రంలో చైన్‌స్నాచింగ్ ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఉప్లూర్‌కు చెందిన ఏనుగందుల జలార్జన్ వద్ధ దంపతులు స్కూటీపై మెండోరాకు వెళ్తుండగా ఏర్గట్లలో బైక్‌పై వచ్చిన ఆగంతకుడు ఏదో సమాచారం కోసం దంపతులను ఆపుకున్నాడు. వారు సమాచారం చెప్పేందుకు వాహనం దిగగానే తర్వాత సదరు వ్యక్తి వద్ధ మెడలో ఉన్న 18 మాసాల పుస్తెలతాడును లాక్కొని పరారయ్యాడు. గమనించిన స్థానికులు చైన్‌స్నాచర్‌ను వెంబడిస్తూ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం వరకు వెళ్లారు. అయినా జాడ దొరకలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాము పేర్కొన్నారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

మోర్తాడ్: మండల కేంద్రంలోని మెండివాగులో చేపలు పట్టేందుకు వెళ్లి గల్లంతైన సురేష్ మృతదేహం బుధవారం లభ్యమైంది. సురేష్ వ్యవసాయ కూలీగా పనిచేస్తుండగా మెండివాగులో చేపలు పట్టేందుకు వెళ్లి మంగళవారం అందులో పడిపోయాడు. అతను ఆచూకీ ఎంతగాలించిన లభించలేదు. బుధవారం స్థానిక రైతులు వాగు సమీపంలో వంతెన వద్ద మృతదేహం లభ్యమైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ పేర్కొన్నారు.

ఆస్తి ఇవ్వడం లేదని ఒకరి ఆత్మహత్య

నిజామాబాద్ రూరల్: తనకు రావాల్సిన ఆస్తిని ఇవ్వడం లేదనే మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు రూరల్ ఎస్‌హెచ్‌వో ఆరిఫ్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. నాలుగో డివిజన్ కాలూరు గరోకు చెందిన రాజిరెడ్డి(37)కి ఇంట్లో ఆస్తి పంపకాల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. దీంతో మనస్తాపానికి గురైన అతను బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో పేర్కొన్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వన్యప్రాణుల వేటగాళ్ల అరెస్ట్

మాచారెడ్డి: మండలంలోని తడకపల్లి శివారులో ఇద్దరు వన్యప్రాణుల వేటగాళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్సై అనిల్ బుధవారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. అటవీ శాఖ సెక్షన్ అధికారి ఎఎం పాషాతో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు బీటీఎన్ ఎక్కల్లో అనుమానాస్పదంగా కనిపించడంతో వారి వద్ద దనిపించు అడవి పంది, దానిని చంపడానికి ఉపయోగించిన తాడు ఉన్నాయి. అనంతరం వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

దుకాణాలపై దాడులు

నవీపేట: మండల కేంద్రంలోని పలు దుకాణాలపై తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి మహ మ్మద్ నుఖాన్ అలీ బుధవారం దాడులు చేశారు. కొన్ని తక్కెట్లపై సంపూర్ణ సమాచారం లేకపోవడంతో ముగ్గురు వ్యాపారులపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. దాడిలో సిబ్బంది రవీందర్, సురేందర్, రాజలింగం పాల్గొన్నారు.